# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 08, డిసెంబర్ 2023 | పేజీలు: 04





# నల్లమల్ల పులిబిడ్డకు సీఎం పీఠం..





- ఎనుముల రేవంత్ రెడ్డి అనే నేను.. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- ముఖ్యమంత్రి నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన వేలాదిమంది జనం
- ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి ముఖ్యమంత్రులు నాడు బూర్గుల - నేడు రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఇచ్చిన సోనియా ఇచ్చిన తీర్చుకున్నాం
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)–చారగొండ వెంకటేష్ డిసెంబర్ 7:

**రాజకీయ ప్రస్థానంలో** ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ అంచలంచలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఒంటరి చేత్తో మోసుక వెళ్లి తెలంగాణ రాష్ట్రంలో గత వారం కొద్ది రోజుల క్రితం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి కళ్ళు బైర్లు కమ్మేళ కాంగ్రెస్ పార్టీని గెలుపొందించే పాత్రలో ఎనుముల రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరించి కాంగ్రెస్ జెండా తెలంగాణ రాష్ట్రంలో రెపరెపలాడించారు. పట్టువోని విక్రమార్కుని లాగా గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాదు ఎల్‌బి స్టేడియంలో ముఖ్యమంత్రి పీఠం అవరోధించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి నలుమూలల కాంగ్రెస్ మిగతా 2లో..

# మిగ్‌జాం బీభత్సం

- నేల వాలిన వందలాది ఎకరాల వరి పంట
- కన్నీరు పెడుతున్న రైతన్నలు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబర్ 07:

**మిగ్‌జాం తుఫాను** ప్రభావంతో తొర్రూర్ మండలంలో వందలాది ఎకరాల వరి పంట, పత్తి, మిరప, ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా కష్టాలు పడుతున్నారు. అలాగే ధాన్యపు రాసులు తడిసి ముద్దయ్యాయి. రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వానకాలం వరి కోతలు సగమే పూర్తయ్యాయి. ఇంకా ఆయా గ్రామాల్లో కోతలు కొనసాగుతున్నాయి. వరి కోత, నూర్పిడి దశలో ఉంది. పలు ప్రాంతాల్లో ధాన్యం కల్లాల్లో ఆరబెడుతున్నారు. కోత మిగతా 2లో..



ఫోకస్ న్యూస్
శుక్రవారం 08, డిసెంబర్ 2023

# నల్లమల్ల పులిబిడ్డకు ముఖ్యమంత్రి పీఠం

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు తండోప తండాలుగా ప్రమాణ స్వీకారానికి తరలి వచ్చారు. రేవంత్ రెడ్డి సీఎం ప్రమాణ స్వీకారోత్సవముకు ప్రజలు కరతాల ధ్వనులతో స్టేడియం మొత్తం మారుమరోగింది.

### అచ్చంపేట నల్లమల్ల పులిబిడ్డ రేవంత్ రెడ్డికి సీఎం పీఠం..

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని ఒక మారుమూల స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో జన్మించిన నల్లమల్ల పులిబిడ్డ రేవంత్ రెడ్డి గురువారం సీఎం పీఠం పై కూర్చోవడంతో నల్లమల్ల ప్రజలు అర్షధ్వానాలతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవానికి వందలాదిగా బయలుదేరి వచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పీఠం అచ్చంపేట నియోజకవర్గనికి చెందిన మా నల్లమల్ల పులిబిడ్డ ఎనముల రేవంత్ రెడ్డికి ప్రకటించడం పట్ల కేంద్ర ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి నియోజకవర్గం ప్రజలు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి ఇద్దరు ముఖ్యమంత్రులు నాడు బూర్గుల రామకృష్ణ, నేడు ఎనుముల రేవంత్ రెడ్డి..

నాడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో బూరుగుల రామకృష్ణ గత 70 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం పీఠాన్ని అవరోధించారు. నేడు ఇదే ఉమ్మడి పాలమూరు జిల్లాలో నూతనంగా తెలంగాణ రాష్ట్రానికి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం లక్షలాదిమంది సమక్షంలో సీఎం పదవికి ప్రమాణ స్వీకారం చేశాడు. యువ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని ఆకాంక్షిస్తున్నారు. సీఎం సొంతూరు నుండి వందలాదిగా ప్రమాణ స్వీకారానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా గురువారం మధ్యాహ్నం 1 :23 గం. నిమిషాలకు ప్రమాణస్వీకారం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత శతాబ్ది కాలం నుండి ప్రజలు గడిల పాలనలో బంధి అయ్యారన్నారు. కాంగ్రెస్ నూతన పరిపాలనలో తెలంగాణ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండే విధంగా పరిపాలన కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రగతి భవన్ గేట్లు బద్దలు కొట్టి ప్రజా పరిపాలన కొనసాగిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకున్నామని ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నూతనంగా ఎన్నికైన క్యాబినెట్ మంత్రులను గవర్నర్ తమిళిసై సుందరజన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా ప్రజలు తండాలుగా ఎల్బీ స్టేడియం కు తరలివచ్చారు.

# మిగ్‌జాం బీభత్సం..

(మొదటిపేజీ తరువాయి..)

దశలో ఉన్న వరి ఈదురుగాలులు, తుపాను కారణంగా కంకి బరువుకు నేలవాలుతోంది. గాలులకు ఆరిపోయి ఉన్న కంకుల నుంచి గింజలు నేలరాలిపోతున్నాయి. ఇక నేలవాలిన కంకులు తేమ కారణంగా మొలకొచ్చే ప్రమాదం కూడా ఉంది. ఇక నేలవాలిన వరిని యంత్రాలు కోయటం అంతగా సాధ్యం కాదు. కూలీలతో వరికోతలు జరిపించాల్సి ఉంటుంది. దీంతో రైతులకు ఖర్చులు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఓ వైపు పంట నేలవాలి కొంత దెబ్బతినగా, మరో వైపు కూలీల ఖర్చులు పెరిగి పెట్టుబడులు మరింతగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయి. ఇక కల్లాల్లో ఆరబెట్టిన రైతులు రాశులుగా చేసి టార్పాలిన్లను కప్పి రక్షించుకునే పనిలో ఉన్నారు. తేమతో ఉన్న ధాన్యం రాశులు నాణ్యత కోల్పోతాయని రైతులు దిగులు చెందుతున్నారు. రెండు రోజులు తుపాను కొనసాగితే రాశుల్లో మొలకొచ్చే ప్రమాదం కూడా ఉందని రైతులు చెబుతున్నారు. మండలంలోని సోమవరపు కుంట తండాలో సుమారు 50 ఎకరాల చేతికొచ్చే వరి పంట తుఫాన్ ప్రభావంతో నేల పాలయింది. మండలంలోని ఆయా గ్రామాల్లో వందలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిలింది. దానిపై వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

### నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..



రైతు బానోతు దానియల్, గ్రామం సోమవరపుకుంట తండా మిగ్ జాం తుఫాను ప్రభావంతో కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో నేలపాలైందని. వేలాది రూపాయలు అప్పు తీసుకొచ్చి పంట పండించి తీరా చేతికొచ్చే సమయంలో ఈ తుఫాన్ రావడం వల్ల మట్టిపాలైందన్నారు. ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

- మాజీ బీఎస్ఎఫ్ సైనికుడు ధరావత్ భాస్కర్ నాయక్...
- తొర్రూర్‌లో రాయల్ దమ్ బిర్యాని సెంటర్ ప్రారంభం...




తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 07: మహిళలు కూడా ఎవరిపై ఆధార పడకుండా స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడి ఎదగాలని మాజీ బిఎస్ఎఫ్ సైనికుడు హవల్దార్ మేజర్ ధరావత్ భాస్కర్ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర టాకీస్ దగ్గరలో శ్రీదేవి హెూటల్ ఎదురుగా వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ని అనుకొని రాయల్ దమ్ బిర్యాని సెంటర్ ను మాజీ బిఎస్ఎఫ్ హవల్దార్ మేజర్ భాస్కర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ తన భర్త ధరావత్ నందకిషోర్ బార్డర్ ఆర్మీగా కొనసాగుతున్న తరుణంలో తను కూడా ఏదో పని ఒక పని చేస్తూ తన భర్తతో పాటు తను కూడా ఆర్థికంగా తోడ్పడాలని సదుద్దేశంతో ఆర్మీలో పనిచేస్తున్న ధరావత్ నందకిషోర్ సతీమణి సౌజన్య బిర్యాని సెంటర్ ను తన భర్త సహకారంతో ఏర్పాటు చేసుకుని తను కూడా ఆర్థికంగా ఎదగాలని సంకల్పించుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా ధరావత్ సౌజన్య ను ఆదర్శంగా తీసుకొని సొంత వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలకు ఆర్థిక సహకారంతో తోడ్పాటు అందించాలని సూచించారు. అవకాశాలను తమకు తామే సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా తన సతీమణి సౌజన్య నిర్ణయాన్ని గౌరవిస్తూ బిర్యానీ సెంటర్ ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. ధరావత్ నందకిషోర్ లాగా ప్రతి ఒక్కరూ తమ సతీమణులకు సముచిత స్థానం కల్పిస్తే వారి కుటుంబం ఆర్థికపరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషకరంగా ఉంటుందన్నారు. రాయల్ దమ్ బిర్యాని సెంటర్ విజయవంతంగా వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ ధరావత్ సౌజన్య నందకిషోర్ ఉన్నత స్థాయికి ఎదగాలని భాస్కర్ నాయక్ ఆకాంక్షించారు. నూతన బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తరుణ్ మంగమ్మ హరీష్ ప్రవీణ్ అరుణ్ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో దేశానికి శ్రీరామ రక్ష

- బిజెపి జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావు



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 07

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశానికి శ్రీరామరక్ష ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ముద్దిరాజు రామచందర్ రావు అన్నారు.గురువారం తొర్రూరు పట్టణంలోని 3,4, వార్డులకు చెందిన తూర్పాటి శివ,తూర్పాటి సునిల్,తూర్పాటి రమేష్,తూర్పాటి చిరంజీవి,తూర్పాటి సంజయ్, సిరిపాటి అనిల్, పత్తి పవన్, బోడపర్తి పాండు,తూర్పాటి విజయ్, అల్లం షారుప్,ఛార్ల విజయ్ లతో పాటుగా 100మంది యువకులు హిందుత్వ భావజాలం, ప్రదాని నరేంద్ర మోడీ సుపరిపాలన పట్ల ఆకర్షితులై బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు.జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావు,బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డిలు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో అహర్నిశలు కృషి చేస్తున్న ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ధేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉంటుందని,పేదల కష్టాలు స్వయంగా అనుభవించిన వ్యక్తిగా తన లాంటి ఇబ్బందులు మరెవ్వరూ పడకుండా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మోడీ పేదల పక్షపాతిగా మారిపోయాడని తెలిపారు.రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ సుపరిపాలన పట్ల ఆకర్షితులై బీజేపీ లో యువకులు చేరడం అభినందనీయమన్నారు. తెలంగాణలో ప్రతీ గ్రామంలో యువత మోడీ నాయకత్వం పై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.బీజేపి పోరాటంతోనే తెలంగాణలో కేసిఆర్ కుటుంబ పాలన,నియంత పాలన అంతం అయిందని,పాలకుర్తి ప్రజలకు విముక్తి లభించిందని తెలిపారు.భాద్యత కలిగిన ప్రతిపక్షం గా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్,కాగు నవీన్, నూకల నవీన్, శ్రీనాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రాజనర్సింహకి మంత్రి పదవి రావడం పట్ల హర్షం..

ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి



సంగారెడ్డి జిల్లా అందోల్లు నుయోజికవర్గం రాయికోడ్ మండలము మహామదుపూర్ గ్రామంలో దామోదర్ రాజనర్సింహ కి మంత్రి పదవి రావడంతో సంతోషంతో శుభా కాంక్షలు తెలియజేస్తున్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీ సంగామెస్ ఉపాధ్యక్షుడు బీ రాజు యువ నాయకుడు హిందూరి అనీల్ కుమార్ ఆరే వెంకట్ పాటిల్ బీ ధనరాజ్ బీ జగదీశ్వర్ బీ బీమన్న బీ శంకర్ బీ సుధాకర్ పీరగాని ఈశ్వర్ కే బాకన్న కే సంగమేశ్వర్ పాల్గొన్నారు.